**ప్రజల మాట ప్రగతి బాట**

**మల్కాజిగిరి నియోజకవర్గం**

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం..

### కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలి : మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, అల్వాల్, నవంర్ 15: బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం అల్వాల్, మల్కాజిగిరి, మచ్చ బొల్లారం, వినాయక్‌నగర్, వెంకటాపురం, గౌతంనగర్, అల్వాల్ డివిజన్‌లలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్‌ను విశ్వనగరంగా అభివృద్ధి చేయడానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గాన్ని మాడల్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని అన్నారు. ఇక్కడ జరగనున్న అభివృద్ధిపనులను మంత్రి హరీశ్‌రావు నెలకు ఒకసారి వచ్చి సమీక్షించనున్నారని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధికోసం ప్రభు త్వం మంజూరు చేసిన రూ.6కోట్ల నిధులను ఇప్పుడున్న ఎమ్మెల్యే తీసుకురాలేక పోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ సర్వే నంబర్ 278లోని భూముల సమస్యను పరిష్కరించకపోవడంతో ఇక్కడ ఇండ్లు కట్టుకుని నివసిస్తున్న దాదాపు లక్ష మంది ఇబ్బందులు పడుతుండగా.. విషయాన్ని మంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకవెళ్లామని, వెంటనే సీఎం జిల్లా కలెక్టర్ ద్వారా సమస్యను పరిష్కరించారని అన్నారు. సంక్షేమ పథకాల ఫలాలు అందరికి అందేలా కృషి చేస్తామని అన్నారు. ఇప్పటికే వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నెలనెలా పెన్షన్‌లు అందజేస్తున్నామని, విడతలవారీగా రూ.5వేల పెన్షన్‌లు అందజేస్తామని అన్నారు. సన్న బియ్యం, రూ.400గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తామని అన్నారు. మ్యానిఫెస్టోలోని అన్ని హామీలను అమలు పరుస్తామని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మీనాఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, అమీనుద్దీన్, జేపీసీ వెంకన్న, అనిల్‌కిశోర్, పరమేశ్, భాగ్యనందరావు, పుదారి రాజేశ్ కన్న, చికెన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, మోసిన్, అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్ డివిజన్, తిరుమల ఎన్‌క్లేవ్ కాలనీ సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి


మౌలాలి డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తూ వృద్ధురాలిని హత్తుకుని నేనున్నానని భరోసా ఇస్తున్న మర్రి మమతారెడ్డి


అల్వాల్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, నాయకులు


మల్కాజిగిరి డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్


మల్కాజిగిరి డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

## అభివృద్ధి చేశాం..ఆదరించండి

### సంక్షేమం, అభివృద్ధికే ఓటేయండి

### బీఆర్ఎస్ కార్పొరేటర్, నాయకులు


నేరేడ్‌మెట్‌లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను పంచుతూ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మీన, మహిళలు

నేరేడ్‌మెట్, నవంబర్ 15: మల్కాజిగిరి నియోజకవర్గంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని చూసే ఓటేయాలని నేరేడ్‌మెట్ కార్పొరేటర్ మీన, మాజీ కార్పొరేటర్ శ్రీదేవి హన్మంతరావు అన్నారు. బుధవారం నేరేడ్‌మెట్, యాప్రాల్, బాలాజీ కాలనీ, అంతయ్యకాలనీ, వినాయకనగర్, తదితర ప్రాంతాల్లో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ..ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూ చించారు. ప్రజా సమస్యలను విస్మరించి ప్రజలను మోసం చేసే పార్టీలను గెలిపించవద్దని అన్నారు. హ్యాట్రిక్ విజయం అనంతరం అధికారంలో రాగానే పింఛన్లను దశల వారీగా రూ.5వేలు పెంచుతామని, రూ.5లక్షల బీమా, రూ. 400కే గ్యాస్ సిలిండర్, సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో చీకట్లే మిగులుతాయని , పథకాలు బంద్ అవుతాయన్నారు. అభివృద్ధి కావాలా..వినాశనం కావాలా ప్రజలే తేల్చుకోవాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మర్రిని గెలిస్తే భవిష్యత్తులో మర్ని అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ప్రచారంలో ఏ కాలనీ, ఏ డివిజన్‌కు వెళ్లినా భారీ స్పందన వస్తుందన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమలో బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, శంకర్‌రావు, చంద్రశేఖర్‌గౌడ్, శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


బాలాజీ కాలనీలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ శ్రీదేవి హన్మంతరావు, తదితరులు


యాప్రాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేత రావుల అంజయ్య , తదితరులు

## మల్కాజిగిరి ఎన్నికలబరిలో 33 మంది అభ్యర్థులు

మల్కాజిగిరి, నవంబర్ 15: మల్కాజిగిరి నియోజకవర్గం ఎన్నికల బరిలో 33 మంది అభ్యర్థులు ఉన్నట్లు ఎన్నికల అధికారి రవి కిరణ్ అన్నారు. బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గ ఎన్నికల కార్యాలయంలో 41మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా... 8మంది ఉపసంహరించుకున్నారని, ఎన్నికల బరిలో 33మంది అభ్యర్థులు ఉన్నారని అన్నారు.

## అనుమానాస్పదస్థితిలో వృద్ధుడు అదృశ్యం


భూమయ్య (ఫైల్)

మల్కాజిగిరి, నవంబర్ 16 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వృద్ధుడు అనుమానాస్పదస్థితిలో అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. అల్వాల్ డివిజన్, భవానీ నగర్‌కు చెందిన టి. భూమయ్య (65) రిటైర్ట్ టీచర్. ఇతనికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. బుధవారం రాత్రి 9గంటలకు చపాతీ తెచ్చుకునేందుకు ఇంటి నుంచి కాలినడకన వెళ్లి తిరిగి వస్తుండగా భూమయ్యను గుర్తు తెలియని బైక్ ఢీకొట్టింది. రోడ్డు ప్రమాదంలో గాయపడి స్పృహ తప్పిన భూమయ్యను కాసేపటి ముగ్గురు వ్యక్తులు వచ్చి హాస్పిటల్‌లో జాయిన్ చేస్తామని ఆటోలో తీసుకెళ్లారు. గురువారం వరకు భూమయ్య జాడ తెలియకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి ..


బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నాయకులకు ..కండువా కప్పి ఆహ్వానిస్తున్న జితేందర్‌రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 15: ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు మ ల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్ రెడ్డి అన్నారు. బుధవారం గౌతంనగర్ డివిజన్, మల్లికార్జుననగర్‌కు చెందిన బీజేపీ నాయకులు స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వా నించారు. బీఆర్ఎస్‌లో చేరినవారిలో గోవర్ధన్‌రావు, వినోద్, దక్షిణామూర్తి, దత్తాత్రేయ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకన్న, మేక ల రాముయాదవ్, సిద్ధిరాములు, పీవీ సత్యనారాయణ, మల్లేష్‌యాదవ్, మడపాటి వీరేశం, బైరుఅనిల్, జనార్ధన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.